
సినిమా ప్రత్యేక అనుబంధం
suryachitramagazine@gmail.com
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025



# శివ భక్తురాలిగా...

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025


# శివ భక్తురాలిగా...



సీనియర్ హీరోయిన్స్ చాలా వరకు లేడి ఓరియెంటెడ్ కాన్సెప్ట్ లతోనే బౌన్స్ బ్యాక్ అయ్యే ప్రయత్నం చేస్తున్నారు. హీరోలతో సంభంధం లేకుండా వారి కంటూ ఒక ప్రత్యేకమైన స్టార్ ఇమేజ్ తో సోలో సక్సెస్ కొట్టాలని చూస్తున్నారు. ఇక ఇప్పుడు తమన్నా భాటియా కూడా అదే రూట్లో ప్రయత్నం చేస్తోంది. గ్లామర్ రోల్స్ లో వరుసగా కనిపించిన ఈ మిల్కీ బ్యూటీ, ఇప్పుడు ఓ డివోషనల్ థ్రిల్లర్‌లో నాగ సధ్విగా కనిపించనుంది.

'ఓదెలా రైల్వే స్టేషన్' సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న 'ఓడెలా 2'లో ఆమె ప్రధాన పాత్రలో నటిస్తోంది. శివ భక్తురాలిగా కనిపించబోతున్న ఈ పాత్ర కోసం తమన్నా లుక్, బాడీ లాంగ్వేజ్‌పై చాలా కష్టపడినట్టు సమాచారం. అశోక్ తేజ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కాంతార ఫేమ్ అజినిష్ లోకనాథ్ సంగీతం అందించారు. ఈసారి తమన్నా స్ట్రాంగ్ హిట్ కొట్టాల్సిన అవసరం ఉంది. ఇటీవల ఆమె చేసిన పలు సినిమాలు బాక్సాఫీస్ వద్ద అంచనాలను అందుకోలేకపోయాయి. ఓటీటీలో కొన్ని ప్రయత్నాలు చేసినా, ఫలితాలు మిశ్రమంగానే నిలిచాయి. అందుకే సంపత్ నంది రచన, దర్శకత్వ పర్యవేక్షణలో వస్తున్న 'ఓదెలా 2' సినిమాపై ఈసారి భారీ నమ్మకంతో ఉంది. తన కెరీర్‌లో నిలిచిపోయేలా ఈ చిత్రం మంచి విజయం సాధిస్తే, తమన్నా మళ్లీ టాప్ రేసులోకి రావొచ్చని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇక బాక్సాఫీస్ పరంగా చూస్తే ఈ సినిమాకు పర్ఫెక్ట్ రిలీజ్ డేట్ సెట్టయ్యింది. ఏప్రిల్ 17న 'ఓదెలా 2' సినిమా థియేటర్లలోకి రానుంది. ఇది ఏకంగా సమ్మర్ సెలవులు మొదలయ్యే టైమ్. చదువులకు అలసటగా ఉన్న విద్యార్థులకు ఓ థ్రిల్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఈ డేట్‌ను ఫిక్స్ చేసినట్టు సమాచారం.

**తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. అశోక్ తేజ దర్శకత్వంలో, మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్‌పై డి మధు నిర్మించిన ఈ చిత్రం ప్రతి అప్‌డేట్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. తమన్నా నాగ సాధువుగా, మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా టీజర్ అంచనాలని నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్ళింది.**

ఈ వేసవిలో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్ లలో ఒకటిగా ఏప్రిల్ 17న సినిమా ఓదెల2 థియేటర్స్ లో విడుదల కానుంది. హారర్, థ్రిల్లర్ చిత్రాలకు అన్ని వర్గాల ప్రేక్షకులలో ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా శక్తివంతమైన పాత్రలో కనిపించనున్న ఓదెల 2 కథనం, సాంకేతిక అంశాల పరంగా ఇంతకు ముందు ఎప్పుడూ చూడని గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించనుంది.

రిలీజ్ డేట్ పోస్టర్ తమన్నాను ఊహించని లుక్‌లో ప్రజెంట్ చేసింది. ఆభరణాలతో సాంప్రదాయ దుస్తులలో ధరించి, ఆమె ఒక సాధారణ మహిళగా కనిపిస్తునే ఇంటెన్స్ ఎక్స్ ప్రెషన్, గాయం గుర్తులు క్యారెక్టర్ పై చాలా క్యూరియాసిటీనీ పెంచాయి. వారణాసి నేపథ్యం మిస్టీరియస్ లేయర్ ని యాడ్ చేస్తున్నాయి. హెబా పటేల్, వశిష్ట ఎన్ సింహ ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. థ్రిల్లింగ్ యాక్షన్‌ను కథలలో అద్భుతంగా బ్లెండ్ చేయడంలో పేరుతెచ్చుకున్న సంపత్ నంది ఓదెల 2ని పర్యవేక్షిస్తున్నారు. ఈ చిత్రానికి కాంతర ఫేం అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. సౌందరరాజన్ ఎస్ సినిమాటోగ్రఫీ నిర్వర్తించగా, రాజీవ్ నాయర్ ఆర్ట్ డైరెక్టర్. అద్భుతమైన టెక్నికల్ టీంతో ఓదెల 2 ఒక మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

హీరోయిన్ తమన్నా భాటియా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఓదెల సినిమాని డైరెక్టర్ అశోక్ గారు చాలా అద్భుతంగా తీశారు. ఆ సినిమా చూసినప్పుడే దానికి పార్ట్ 2 ఉండాలని భావించాను. సంపత్ నంది గారు పార్ట్-2 ఐడియా చెప్పినప్పుడు ఎక్సైటింగ్ గా అనిపించింది. ఇది ఈజీ జోనర్ కాదు. ఒక పల్లెటూరి కథని ఇంత ఎక్సైటింగ్ గా థ్రిల్లింగ్ గా చెప్పడం మామూలు విషయం కాదు. డైరెక్టర్ అశోక్ సినిమాని నెక్స్ట్ లెవెల్ లో తీశారు. నేను ఏ సినిమా చేసిన ఆడియన్స్ కి ఒక కొత్త ఎక్స్పీరియన్స్ ఉండాలని కోరుకుంటాను. అలాంటి కొత్త ఎక్స్పీరియన్స్ ని ఇచ్చే సినిమా ఇది. భైరవి క్యారెక్టర్ చేయడం యాక్టర్ గా అదృష్టంగా భావిస్తున్నాను. నా కెరీర్ లో హైయెస్ట్ ఐషాట్ క్లోజప్స్ ఉన్న సినిమా ఇదే. భైరవి క్యారెక్టర్‌ని బీలవబుల్, నేచురల్, మ్యాజికల్ గా చూపించడం నిజంగా బిగ్ ఛాలెంజ్. మధు గారు సినిమాని చాలా గ్రాండ్‌గా నిర్మించారు. ఇది గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండే సినిమా. తప్పకుండా అందరికీ గ్రేట్ బిగ్ స్క్రీన్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది'అన్నారు

సంపత్ నంది మాట్లాడుతూ.. ఈ సినిమా టీజర్ కి ఆర్గానిక్ గా చాలా అద్భుతమైనటువంటి రెస్పాన్స్ వచ్చింది. దీనికి కారణం మీడియా, ప్రేక్షకులు, లార్డ్ శివ. ఈ సినిమా గురించి మంచి మాటలు రాసిన మీడియా వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఓదెల సినిమా నాకు ఒక ఎమోషన్. నేను ఆ ఊర్లో పుట్టి పెరిగాను. చాలా గౌరవంగా ప్రేమతో ఈ సినిమాని రాసి తీయడం జరిగింది. ఊరిని కాపాడేది ఆ ఊర్లో ఉన్న ఇలవేల్పు దేవుడి గుడి. ఒక లైన్ లో చెప్పాలంటే.. ఓదెల విలేజ్ లో ఒక కష్టం వస్తే ఆ కష్టం పెద్దదైతే ఆ ఊరిలో ఉన్న ఓదెల మల్లన్న నాగ సాధు క్యారెక్టర్ ద్వారా ఎలా పరిష్కరించారనే అనేది కథ. కంటెంట్, స్క్రీన్ ప్లే, విజువల్ వండర్ గా ఉంటాయి.




సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

www. suryaa.com



శుక్రవారం 28 మార్చి 2025




భారతీయ చలనచిత్ర చరిత్రలో ఒక విలక్షణమైన వ్యక్తితో కూడిన విశిష్ట వ్యక్తి డాక్టర్ భానుమతీ రామకృష్ణ. రచయిత్రి, చిత్రకారిణి, నటి, పాటలు రాయడం, పాటలు పాడటం, సంగీతదర్శకురాలు, స్టూడియో అధిపతి, ఎడిటింగ్, దర్శకనిర్మాత ఇలా సినిమాకు సంబంధించిన అన్నిరంగాలలోను ప్రావీణ్యం సంపాదించి బహుముఖ ప్రజ్ఞాశాలిగా వేనోళ్ళ ప్రశంసలందుకున్న మహిళా మణిదీపం డాక్టర్ భానుమతి. తెలుగులో తొలి మహిళా దర్శకురాలుగానే కాక బహుముఖ ప్రజ్ఞాశాలిగా అర్థశతాబ్దం పాటు తనకంటూ ఒక ప్రత్యేకస్థానం పొందిన నటీమణి పి. భానుమతి. కేవలం పురుషులకే సాధ్యం అయిన సినీ సాంకేతిక నైపుణ్యంలోనూ ప్రావీణ్యం సంపాదించి నటిగా, గాయనిగా, దర్శకురాలిగా, నిర్మాతగా, రచయితగా, సంగీత దర్శకురాలిగా విభిన్న కోణాలను స్పృశిస్తూ సాటిలేని మేటి తెలుగు కళాకారిణిగా ఎదిగారు భానుమతి. ఆరణాల తెలుగింటి అత్తగారి కథల "భానుమతి"గా ఆమె పేరు తెలుగు సినీవినీలాకాశాన దాదాపు అర్థశతాబ్దం పాటు మారుమోగిందంటే అతిశయోక్తికాదేమో.

# తెలుగులో తొలి మహిళా దర్శకురాలు

## డాక్టర్ భానుమతీరామకృష్ణ

**ఈ ఏడాది డాక్టర్ పి. భానుమతిరామకృష్ణ శతజయంతిని పురస్కరించుకుని ప్రత్యేక వ్యాసం**



ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లాలో ఒంగోలుకు సమీపంలోని దొడ్డవరం గ్రామంలో సాహితీవేత్తలు, సంగీత కళాకారుల కుటుంబంలో 1925 సెప్టెంబర్ 7న సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. పిన్నవయస్సులోనే తండ్రి బొమ్మరాజు వెంకటసుబ్బయ్య నుంచి సంగీతాన్ని అభ్యసించారు. తండ్రి స్ఫూర్తితో తాను కూడా సంప్రదాయ సంగీతాన్ని, నృత్యాన్ని నేర్చుకుని అపార సంగీత జ్ఞానాన్ని సముపార్జించారు. ఆమె తండ్రి బొమ్మరాజు వెంకటసుబ్బయ్య సంగీత కళాకారుడు. తండ్రి వద్దనే ఆమె సంగీతం నేర్చుకున్నారు. ఇంట్లో సనాతన కట్టుబాట్లను ఎదిరించి, సంప్రదాయ సంగీత కళాకారుడైన తండ్రి బొమ్మ రాజు వెంకటసుబ్బయ్యను ఒప్పించి 13 సంవత్సరాల చిరుప్రాయంలోనే సినిమాలలో వేషం కట్టారు భానుమతి. బాల్యం నుంచి ధైర్యం, మంచితనం, మానవత్వానికి ప్రతిరూపంలా అనేక సుగుణాలతో ఎదిగారు.

### తొలిసారి చలనచిత్రాలలో...

1939 సంవత్సరంలో తొలిసారిగా 'వర విక్రయం' అనే చిత్రంలో నటించిన భానుమతి కెరీర్‌ను ఆ తరువాత వచ్చిన "కృష్ణప్రేమ", "స్వర్గసీమ" చిత్రాలు మలుపుతిప్పాయి. ఆ సినిమాలో హీరోతో సమానమైన పాత్రలనే ఒప్పుకునే వారు ఆమె. దర్శకుడు సి.పుల్లయ్య 'వరవిక్రయం'(1939) చిత్రంలో కాళింది పాత్ర కోసం ఓ కొత్త నటిని అన్వేషిస్తున్నారు. భానుమతి విషయం ఆయనకు స్నేహితుల ద్వారా తెలిసింది. సినిమాలో అవకాశం అనగానే భానుమతి తండ్రి సుబ్బయ్య మొదట ఒప్పుకోలేదు. కానీ 'లవకుశ' సినిమా తీసిన దర్శకుడని తెలియగానే కాస్త మెత్తబడ్డారు. భానుమతి నటించాలంటే కొన్ని షరతులకు అంగీకరించాల్సిందే అన్నారు. అన్నింట్లోకి ముఖ్యమైంది. ఆమె ఒంటి మీద మగవాళ్లెవరూ చేయి వేయ కూడదన్నది. రెండో షరతు తన కూతురిపై చిత్రీకరించే ప్రేమ సన్నివేశాల్లో కౌగిలింతలు ఉండకూడదని సుబ్బయ్య పెట్టిన షరతు. ఆ ప్రభావం ఆమె సినీ జీవితంపై చాలా కాలం పనిచేసింది. ఆ తరువాతి కాలంలో కూడా ఆమెని కౌగిలించుకోవడానికి హీరోలు సంశయించేవారు. అన్నింటికీ పుల్లయ్య అంగీకరించడంతో ఆ సినిమాలో 'కాళింది' పాత్రను భానుమతి పోషించారు. అనంతరం పుల్లయ్య దర్శకత్వం వహించిన మరో చిత్రం 'మాలతీ మాధవం' (1940)లో మాలతి పాత్రను ఆమె పోషించారు. నటిగా అనుభవం లేకపోయినా చక్కని కంఠస్వరం కలిగి ఉండటంతో ఆ వేషం ఆమెని వరించింది. ఈ చిత్రం దెబ్బ తిన్నా, భానుమతి పాటలు బాగున్నాయని అందరూ మెచ్చుకున్నారు. మొదటి, రెండు చిత్రాల్లోలా కాకుండా 'ధర్మపత్ని' సినిమాలోని ఉమ పాత్రను భానుమతి స్వేచ్ఛగా నటించగలిగారంటే దానికి దర్శకుడు పి.పుల్లయ్య కూడా కొంత కారణం. విషాద భరిత పాత్రలకు తప్ప భానుమతి పనికిరాదేమో అనే ముద్ర ఆమె మీద పడే సమయంలో వాటికి భిన్నమైన పాత్ర ఇందులో పోషించి పేరు తెచ్చుకు న్నారు. ఒక వైపు సినిమాల్లో నటిస్తూనే మరొకవైపు పాటలు పాడుతూ ఆమె అందరినీ ఆకట్టుకున్నారు. మరోవైపు సంగీతం కూడా కంపోజ్ చేశారు. 19వ ఏట రైటర్‌గా మారి ఆశ్చర్యపరిచింది. ఆమెకున్న కుండబద్దలు కొట్టి నట్లు మాట్లాడే నైజాన్ని అందరు పొగరు అనుకునేవారు. అయినా ఆమె చలించేవారు కారు.

### వివాహం

1943, ఆగష్టు 8వ తేదీన తమిళ, తెలుగు చిత్ర నిర్మాత, డైరెక్టరు, ఎడిటరు అయిన పి.యస్. రామకృష్ణారావును భానుమతి ప్రేమ వివాహం చేసుకున్నారు. 20 ఏళ్ల వయసులో రామకృష్ణను ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. భానుమతి జీవితాన్ని మలుపు తిప్పిన చిత్రం 'కృష్ణప్రేమ' (1943). ఆ చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న పాలువాయి రామకృష్ణతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి, వారి పెళ్లికి దారి తీసింది. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా 1943 ఆగస్టు 8న మద్రాసు చైనా బజారులో ఉన్న బైరాగి మఠ దేవాలయంలో వీళ్లిద్దరి పెళ్లి జరిగింది. భానుమతి తొలి చిత్రం సి.పుల్లయ్య దర్శకత్వం వహించిన 'వరవిక్రయం' (1939). ఆ తర్వాత మాలతీ మాధవం, ధర్మపత్ని, భక్తిమాల, కృష్ణప్రేమ, గరుడ గర్వభంగం, తాసిల్దారు చిత్రాలలో ఆమె నటించారు. 'కృష్ణప్రేమ' (1943)లో నటిస్తున్నప్పుడు ఆ చిత్రానికి సహాయ దర్శకుడుగా పనిచేస్తున్న రామకృష్ణ ప్రేమలో పడ్డారు. 'పెంకిఘటం, మొండిఘటం అయిన భానుమతిని మీరెలా పెళ్లి చేసుకున్నారు?' అని రామకృష్ణ సన్నిహితులెవరైనా ఆయనను అడిగితే, 'నేను చేసుకోలేదు.

(మిగతా 6వ పేజీలో...)



సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.co

శుక్రవారం 28 మార్చి 2025


# అలనాటి పౌరాణిక చిత్ర రాజం...
# భూ కైలాస్ కు 67ఏళ్లు

**తెలుగు చిత్ర సీమలో అజరామరంగా నిలిచిన అలనాటి మేటి పౌరాణిక చిత్రం భూ కైలాస్ మార్చి 20కి 67 వసంతాలు పూర్తి చేసుకుంది. నేటికీ అద్భుత చిత్ర రాజంగా తెలుగు సినీ ప్రేక్షకుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయింది.**

ఎ.వి.ఎం. సంస్థ నిర్మించిన ఎన్నో ఆణి ముత్యాల్లో అజరామరంగా నిలిచి పోయిన పౌరాణిక చిత్రం 1958లో విడుదలైన 'భూకైలాస్. అలనాటి తెలుగు సినీ అగ్ర కథా నాయకులు అయిన ఎన్టీఆర్, ఏఎన్నార్, కథా నాయిక జమున, బి. సరోజా దేవి, ప్రతి నాయకుడు ఎస్వీ రంగారావు, వృద్ధ పాత్రల స్పెషలిస్ట్ హేమలతల మేలు కలయికతో నిర్మితమైన పౌరాణిక చిత్ర రాజం "న భూతో న భవిష్యతి"గా నిలిచింది. భూకైలాస్ కథను 1958లో అదే ఏ.వి.యం. సంస్థ తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో నిర్మించింది. తెలుగు చిత్రంలో యన్.టి.రామారావు (రావణా సురుడు), అక్కినేని నాగేశ్వరరావు (నారదుడు), జమున (మండోదరి), ఎస్.వి.రంగారావు (మండోదరి తండ్రి), హేమలత (కైకేయి) ప్రధాన పాత్రలు పోషించగా కన్నడ చిత్రంలో రాజ్ కుమార్, కల్యాణ్ కుమార్, బి.సరోజాదేవి, నటించారు.

కన్నడ చిత్ర రంగంలో నటుడు, దర్శకుడుగా వినుతి కెక్కిన ఆర్.నాగేంద్రరావు ఆ రోజుల్లో విజయ వంతంగా ప్రదర్శించిన నాటకం 'భూకైలాస్', దాని ఆధారంగా ఏ.వి.మెయ్యప్పన్ 1940లో తెలుగులో 'భూకైలాస్' చిత్రాన్ని నిర్మించారు. దానికి మరాఠీ కి చెందిన సుందర రావు నడకర్ణి దర్శకుడు, నిర్మాత తమిళుడు, నటీనటులు కన్నడకు చెందిన ఆర్.నాగేంద్రరావు, యం.వి. సుబ్బయ్య నాయుడు, లక్ష్మీబాయి ప్రధాన పాత్రధారులు. కథను అత్యంత రసవత్తరంగా తెరకు అనువదించారు దర్శకుడు కె.శంకర్. 1940 నాటి చిత్రానికి ఆర్.సుదర్శనం, ఆయనతో బాటు ఆర్.గోవర్ధనం కూడా కలిసి సంగీతాన్ని అందించారు. రావణుని కాలం నాటి సెట్స్ ను అందంగా తెరపై ఆవిష్కరించిన ఘనత కెమెరామన్ మాధవ్ కే దక్కుతుంది. 1958 నాటి రెండవ సినిమాలో రావణా

> **'భూకైలాస్' చిత్ర నిర్మాణం జరుగు తున్న సమయం లోనే ఎన్టీఆర్ కుమారుడు హరికృష్ణ పుట్టువు నొందడం గుర్తుండే విషయం. సుందరాంగా అందు కోరా పాటలో అప్సరసగా ప్రత్యేక పాత్రలో హిందీ చలన చిత్ర తార హెలెన్ నృత్య ప్రదర్శన చేసింది.**





ఎన్.టి.రామారావుబీ నారదుడుగా అక్కినేని నాగేశ్వర రావుబీ మండోదరిగా జమునబీ మయా సురుడు (మండోదరి తండ్రి)గా ఎస్.వి.రంగారావుబీ కేకసి (రావణుని తల్లి)గా హేమ లతబీ పరమ శివుడుగా నాగ భూషణంబీ పార్వతీ దేవిగా బి.సరోజాదేవిబీ అద్భుత నటనా కౌశలాన్ని ప్రదర్శించారు.

సముద్రాల రాఘవాచార్య కథ, గీత, సంభాషణా రచయితగా చేసిన కృషి ఆయన ప్రతిభకు పరాకాష్టగా నిలిచింది. 'రాముని అవతారం రఘుకుల సోముని అవతారం' అనే ఒక్క పాట తార్మాణంగా నిలుస్తుంది. ఈ పాటలో రాముని అవతార వైశిష్ట్యాన్ని చూపించారు. 'దేవదేవ ధవళాచల మందిర', 'జయజయ మహాదేవా', 'తగునా వరమీయా ఈ నీతి దూరునకు..' వంటి పాటలు ఘంటసాల వెంకటేశ్వర రావు గళంలో జీవం పోసు కున్నాయి. 'సుందరాంగా అందుకోరా', 'మున్నీట పవళించు నాగశ యనా' వంటి పాటలు కూడా ఆణి ముత్యాలే. ఆర్.సుదర్శనం, ఆర్.గోవర్ధనం కలసి ఈ చిత్రానికి సంగీతం అందిం చారు. ఈ చిత్రాన్ని మరపురాని మనోజ్ఞ దృశ్య కావ్యంగా మలచిన ఘనత దర్శకుడు కె.శంకర్‌కు దక్కుతుంది.

'భూకైలాస్' చిత్ర నిర్మాణం జరుగు తున్న సమయం లోనే ఎన్టీఆర్ కుమారుడు హరికృష్ణ పుట్టువు నొందడం గుర్తుండే విషయం. సుందరాంగా అందు కోరా పాటలో అప్సరసగా ప్రత్యేక పాత్రలో హిందీ చలన చిత్ర తార హెలెన్ నృత్య ప్రదర్శన చేసింది. యన్.టి. రామారావుకు అభిమానం పెంచిన మొదటి చిత్రంగా 'భూకైలాస్'ను పేర్కొనాలి. 20.3.1958న విడుద లైన ఈ చిత్రం ఉన్నత ప్రమాణా లతో కూడిన పౌరాణిక చిత్రంగా ప్రశంసలు అందు కుంది. ముఖ్యంగా రావణ బ్రహ్మ పాత్ర లో ఒదిగి పోయిన ఎన్టీయార్ ప్రతి నాయకునిగా విశేష ప్రజాదరణ పొంది, రావణుడు అంటే ఇలా ఉంటా డని ప్రేక్షకుల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకుని, అభిమాన నటుడినిగా మారింది ఈ చిత్రం తోనే అనేది నూటికి నూరు పాళ్ళు నిజం.




రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025


(4వపేజీ తరువాయి)

ఆమే నన్ను పెళ్లి చేసుకుంది' అని నవ్వుతూ అనే వారు. పెళ్లి తరవాత కొంతకాలం నటనకు దూరంగా ఉన్నా, భర్త ప్రోత్సాహంతో తిరిగి 'స్వర్గసీమ' చిత్రం నుంచి ఆమె నటించడం ప్రారంభించారు. వీరి ఏకైక తనయుడు భరణి పేరు మీద చిత్ర నిర్మాణ సంస్థను, స్టూడియోను ఏర్పాటు చేసి ఎన్నో వైవిధ్యమైన చిత్రాలను ఈ దంపతులు నిర్మించారు. భానుమతి అప్పటికే 'స్టార్' అయినా ఆమెకు స్వతహాగా ఈ సినిమా అట్టహాసాలు నచ్చేవి కావు. సాధారణంగా, నిరాడంబరంగా ఓ మధ్య తరగతి వనితలా ఉండడానికే ఇష్టపడేవారు. అందుకే పెళ్లైన తర్వాత తను సినిమాలకు దూరంగా, గృహిణిగా స్థిరపడాలనే నిర్ణయం తీసుకున్నారు. అయితే బి.ఎన్. రెడ్డిగారు తను తీయబోయే 'స్వర్గ సీమ' (1945)లో మాత్రం నటించి ఆ తర్వాత ఏ నిర్ణయం తీసుకున్నా సరేనని పట్టుబట్టి భానుమతిని, రామకృష్ణను అంగీకరింప చేశారు. 'స్వర్గసీమ' చిత్రం విడుదలయ్యాక దక్షిణాదిలో సంచలనాన్ని సృష్టించింది. అప్పట్లోనే భానుమతీ రామకృష్ణ దంపతులకు పుత్రోదయమైంది. బిడ్డను మంచిస్థాయిలో పెంచాలనే ఉద్దేశంతో తను చిత్రసీమలో కొనసాగాలనే నిర్ణయాన్ని భానుమతి తీసుకున్నారు. భానుమతి తరంలో అగ్ర హీరోలుగా ఉన్న ఎన్టీఆర్, ఏఎన్నార్ భరణి చిత్రాల్లో హీరోలుగా నటించారు. ఈ సంస్థలో ఏఎన్నార్ పర్మనెంట్ హీరో కాగా, 'చండీరాణి', 'చింతామణి', 'వివాహబంధం', 'అమ్మాయి పెళ్లి' చిత్రాల్లో ఎన్టీఆర్ నటించారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అలనాటి మేటి నటి భానుమతి. మహిళలు చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టడానికి భయపడే సమయంలోనే డైరక్టర్ కుర్చీలో కూర్చొని చండీరాణి అనే సినిమాని తెరకెక్కించారు. 1953లో 'చండీరాణి' సినిమాకు దర్శకత్వం వహించిన పి. భానుమతి తొలి తెలుగు సినీ దర్శకురాలు. ఈ సినిమాను ఏక కాలంలో తెలుగు, తమిళం, హిందీ భాషల్లో తీశారు. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేశారు. అంతేకాకుండా, చండీ రాణి సినిమా కథను అందించడంతో పాటు తన భర్త రామకృష్ణతో కలిసి నిర్మాణ సారథ్యం కూడా వహించారు.

భానుమతి తన ప్రేమ విషయాన్ని సరదాగా ఒక సందర్భంలో పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. సినిమాల్లో అయినా, నిజ జీవితంలో అయినా సాధారణంగా అబ్బాయిలే అమ్మాయిల వెంట పడతారు ప్రేమించమంటూ. కానీ భానుమతిలాంటి తార విషయంలో ఈ కథ రివర్స్‌గా నడిచింది. రామకృష్ణ 'కృష్ణప్రేమ'కు సహాయ దర్శకుడుగా తన పనేమిటో తానేమిటో అన్నట్టుగా ఉండేవారు. ఆయన క్రమశిక్షణ, ఆ ధోరణిని చూసి అందరూ మెచ్చుకోవడం భానుమతి గమనించింది. మొదట ఆరాధనా భావం ఏర్పడింది. ఆ తర్వాత అది ఆయనపై ప్రేమను పెంచింది. 'ఆయనంత పిరికి మనిషి ఎక్కడా ఉండరు. నేను ప్రేమిస్తున్నట్లు ఎన్ని సంకేతాలు ఇచ్చినా నో రెస్పాన్స్! రోజులు గడిచేకొద్దీ నాలో టెన్షన్. ఇంటిదగ్గర మా అమ్మానాన్న నాకు సంబంధాలు చూస్తున్నారు. దాదాపు ఖాయం అయ్యేలా ఉంది. పోనీ ధైర్యంచేసి నా ప్రేమ విషయం నాన్నకు చెబుదామంటే, ఆయనకు వారు నచ్చరని నా గట్టి నమ్మకం. మా నాన్నకు ఆస్తిపరుడు, ఆజానుబాహువు, సంగీత ప్రియుడు, ఇంకా ఏవేవో క్వాలిఫికేషన్లు ఉన్న అల్లుడు కావాలి. ఈయనలో అవేమీ లేవు. ఆస్తిపరుడు కాదు. నెలకు వచ్చే జీతం తప్ప వేరే ఆస్తిలేదు. ఆజానుబాహువు అసలే కాదు. నాకంటే ఒక్క అంగుళం పొడుగు. ఇక పూరికే ఉంటే లాభం లేదని, ఒకరోజు సాయంత్రం చీకటిపడిన తర్వాత రిక్షాలో ఆయన రూమ్‌కు వెళ్లాను. నేను గదిలో అడుగు పెట్టగానే ఆయనకు కంగారు, చెమటలు. నేను సిగ్గువిడిచి చెప్పాను. 'పెళ్లి చేసుకుందాం' అని. ఆయన గారి 'రియాక్షన్' చూడాలి. 'ఇదిగో చూడమ్మాయ్ బాగా ఆలోచించుకో. నువ్వు స్టార్‌వి. నేను ఎడిటర్‌ను (ఆయన ఎడిటింగ్ కూడా చేసేవారు) నాకు వచ్చే జీతం నెలకు యాభై రూపాయలు. దాంతో నిన్ను ఎలా పోషించగలను? బాగా ఆలోచించుకో' అని సలహాలు, నీతులు చెప్పారు. తనంతట తాను సిగ్గువిడిచి, ఒక ఆడపిల్ల వచ్చి పెళ్లి చేసుకోమంటే ఇలా ఏ మగాడైనా మాట్లాడతారా' అని ఓ సందర్భంలో భానుమతి సరదాగా తన ప్రేమకథ గురించి చెప్పారు. భానుమతి, రామకృష్ణ దంపతులు సినీ రంగంతోనూ పరిచయం ఉన్న వారు. నాటి తరానికి, నేటి తరానికి అప్పటి తరానికి కూడా భానుమతి అంటే తెలుసు. కానీ రామకృష్ణ అంటే పెద్దగా తెలియదు. మరి ఈయన ఎవరు? ఎలా పరిచయం అయ్యారు? అనేది పెద్ద ఆసక్తికర విషయం. రామకృష్ణ సహాయ దర్శకుడుగా సినీరం గంలోకి ప్రవేశించారు. బి.ఎన్.రెడ్డి వంటి అప్పటి దిగ్గజ దర్శకుడి వద్ద ఆయన పని చేశారు. ఈ క్రమంలోనే వేదాంతం రాఘవయ్యతోనూ పనిచేశారు. ఇలా పని చేస్తున్న క్రమంలోనే భానుమతితో ఆయనకు పరిచయం అయింది. వాస్తవానికి మగాలి తగలకుండా ఎన్నో జాగ్రత్తలు తీసుకునే భానుమతి అనూహ్యంగా రామకృష్ణతో ప్రేమలో పడ దం వెనుక అతి పెద్ద కారణం ఉందని అంటారు. వేదాంతం రాఘవయ్య సూచనలతో ఆమె రామకృష్ణను వివాహం చేసు కున్నారట. ఇద్దరూ కూడా మంచి అవగాహన ఉన్నవారు కావడం గమనార్హం. అంతేకాదు ఇద్దరూ కూడా సనాతన సంప్ర దాయం ఉన్న కుటుంబాల నుంచి వచ్చారు. దీంతో ఇరువురి మనసులు కూడా చేరువ అయ్యాయి. వీరి వివాహానికి ఎన్టీఆర్ పెద్దగా వ్యవహరించారని తెలుగు చిత్రపరిశ్రమలో అప్పట్లో చెప్పుకునేవారు. ఇక ఏర్పాట్లను అక్కినేని వారు చూసుకున్నారని, భానుమతి కుటుంబం కేవలం పెళ్లికే పరిమితం అయిందని, అతిథులను ఆహ్వానించడం దగ్గర నుంచి ఏర్పాట్ల వరకు అందరూ తలా చేయి వేశారట. ఆ తరువాత దాంపత్య జీవితంలో రామకృష్ణతో కలిసి భానుమతి అనేక రంగాల్లో విస్తరించారు. సినిమా నిర్మాణం నుంచి దర్శకత్వం వరకు అనేక పాత్రలు పోషించారు. కుటుంబాన్ని నడిపించడంలోనూ భానుమతి కీలకంగా వ్యవహరించారు. భరణి పిక్చర్స్‌ను స్థాపించి అనేక అజరామరమైన చిత్రాలను నిర్మించారు. మొత్తానికి భానుమతి మాత్రమే అందరికీ తెలిసిన ప్పటికీ ఆమె జీవితంలో కీలమైన రామకృష్ణ పాత్ర కూడా చాలా ముఖ్యం.



## ఫైర్‌బ్రాండ్

ఓసారి షూటింగ్ జరుగుతున్న సమయంలో తమిళ దర్శకుడు ఆమెను "భానుమతి ఇలా రావే" అన్నాడట. దాంతో "ఎంట్రా పిలిచావు" అని ఆమె అంటూ అతడి చెంప చెళ్లుమనిపించినట్లు మాట్లాడిందట. అప్పటి నుంచి భానుమతిని దర్శకులందరూ గౌరవించి మాట్లాడేవారని అంటారు. ఈ కారణంగానే ఆమెకు ఫైర్ బ్రాండ్ అనే పేరు వచ్చింది. ఇలాంటి మనస్తత్వంతో ఆమె చాలా మంచి అవకాశాలు కూడా పోగొట్టుకున్నారు. భానుమతి ఒంటిపై చేయి వేసి నటించే సన్నివేశాల్లో హీరోలు సైతం జంకేవారట. ఫైర్‌బ్రాండ్‌గా పేరు రావడంతో మిస్సమ్మ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ పోగొట్టుకున్నారు. అయినా దానికి ఆమె బాధపడలేదు. తాను తప్పుకోవడం వల్లే సావిత్రి లాంటి గొప్ప నటి పరిచయం కాగలిగిందని సంతృప్తి చెందారు. భానుమతి 21వ ఏటా నిర్మాతగా మారారు. 25 ఏళ్లకు తన ఏకైక కుమారుడు భరణి పేరు మీద స్టూడియో నిర్మించారు. 28 ఏళ్లకు దర్శకురాలిగా మారారు. ఆమె ప్రేమ వివాహం గురించి అందరికి తెలిసినా ఆ ప్రేమను సాధించుకోడానికి భానుమతి నిరశన దీక్ష చేయడం, గౌరిదేవి పటం ముందు మౌనంగా కూర్చొని రోదించిన విషయం చాలా మందికి తెలియదు. తాను అనుకున్నది సాధించుకోవడం భానుమతికి తెలిసినంతంగా మరెవరికి తెయదు. వీరిద్దరి ఏకైక కుమారుడు భరణి. ఆయన పేరుమీదనే 'భరణి' సంస్థను స్థాపించిన ఈ దంపతులు అనేక అపూర్వ చిత్రాలను అందించారు. హీరోయిన్‌గా ఆమె ఎన్నో సినిమాలు చేశాక క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారింది. తాతమ్మకల, గడసరి అత్త సొగసరి కోడలు, మంగమ్మగారి మనవడు, బామ్మమాట బంగారు బాట తదితర సినిమాల్లో ఆమె అద్వితీయమైన నటనా ప్రతిభను కనబరిచారు. ఈ పాత్రల్లో ఆమె ఆధిక్యతే కనిపిస్తుంది. ఆ రోజుల్లో తెలుగు చిత్రపరిశ్రమలో ఈ పేరు ధైర్యానికి పర్యాయపదం భానుమతి. అసలు ఆ పేరులోనే గాంభీర్యం ఉంది. అది ఆవిడ ప్రతి కదలికలో, చేసే ప్రతి పనిలో సుస్పష్టంగా కనిపించేవారు. ఆత్మాభిమానం భానుమతి ఆభరణం. ఎల్లలు లేని ప్రతిభకు డాక్టర్ భానుమతీ రామకృష్ణ నిదర్శనం. సినీ పరిశ్రమలోని అనేక శాఖల్లో ప్రావీణ్యం సంపాదించుకున్నా తన గౌరవానికి ఏ మాత్రం భంగం వాటిల్లకుండా క్రమశిక్షణతో మెలిగిన అరుదైన వ్యక్తిత్వం ఆవిడది. తన ప్రతిభను దక్షిణ దేశపు సరిహద్దులు దాటించి ఉత్తర ప్రాంతంలోనూ అభినందనలు అందుకున్నారు.



## తమిళ చిత్రాలలో భానుమతి

'స్వర్గసీమ' చిత్రం చూసిన తమిళ దర్శక నిర్మాతలు ఆమెకు తమిళ చిత్రాల్లో అవకాశాలు ఇవ్వడానికి ముందుకొచ్చారు. భానుమతి తమ కుమారుడు భరణి నెలబిడ్డగా ఉన్నప్పుడు 'రత్నకుమార్' అనే తమిళ చిత్రంలో నటించడానికి అంగీకరించారు. పి.యు. చిన్నప్ప అనే ప్రముఖ గాయక నటుడు హీరో. ఆ చిత్రంలో ఎంజిఆర్ ఓ చిన్న వేషం వేశారు. ఆ తర్వాత ఎంజిఆర్ పెద్ద హీరోగా ప్రజాదరణ పొంది, తమిళనాడు ముఖ్యమంత్రి కూడా అయ్యారు. భానుమతి తరువాతి రోజుల్లో ఎ.టి. కృష్ణస్వామి దర్శకత్వంలో 'రాజయోగి' అనే చిత్రంలో నటించినా ఆ చిత్రం ఏవో సమస్యల కారణంగా విడుదల కాకపో యినా, ఆ చిత్రంలో భానుమతి పాడిన పాటలకు మంచి పేరొచ్చింది. అనంతరం తమిళ గాయక నటుడు, ఎంకె త్యాగరాజ భాగవతార్ తీసిన 'రాజముక్తి' చిత్రంలో ప్రథమంగా ఎం.జి.ఆర్. సరసన నటించారు. ఆ చిత్రంలోనే వి.ఎన్. జానకి కూడా నాయిక పాత్ర ధరించారు. (ఆ తర్వాత ఆమె ఎంజిఆర్ రెండో సతీమణి అయ్యారు. ఎంజిఆర్ మరణానంతరం కొన్ని రోజులపాటు తమిళనాడు ముఖ్యమంత్రిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు). 'రాజముక్తి' చిత్రంలో భానుమతి అన్నగా ఎంజిఆర్ అన్నగారైన ఎంజి చక్ర పాణి నటించడం మరో విశేషం. అనంతరం ప్రసిద్ధ తమిళ హాస్య జంట ఎన్.ఎస్. కృష్ణన్, టి.ఎ మధురం నిర్మించిన 'నల్లతంబి' అనే చిత్రంలో ఓ ముఖ్య పాత్ర ధరించారు భానుమతి. ఈ చిత్రంలో క్లియోపాత్రా నాటక ప్రదర్శన ఘట్టం ఉంటుంది. అందులో భానుమతి క్లియోపాత్రాగా నటించి, ఓ ఇంగ్లీషు పాట పాడి, నాట్యం చేయడం ఓ విశేష ఘట్టం. ఆ సంవత్సరమే అంటే 1949లో 'లైలామజ్ను' చిత్రాన్ని తెలుగు, తమిళ భాషల్లో తమ సొంత బ్యానర్‌లో నిర్మించారు. ఈ చిత్రంలో భానుమతి, అక్కినేని నాయికా నాయకులుగా నటించారు. ఇది భరణి సంస్థ రెండో చిత్రం. అంతకుముందు రత్న మాల (1948) చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాలకు పిఎస్ రామకృష్ణ దర్శక త్వం వహించారు. భానుమతి, ఎంజిఆర్ నాయికా నాయకులుగా నటించిన 'అలీబాబా నా పది తిరుడర్గళ్' (తెలుగులో అలీబాబా 40 దొంగలు (1956)గా) విడుదలైంది. అంతకు ముందు అంటే 1954లో భానుమతి ఎన్టీఆర్ సరసన 'అగ్గిరాముడు'లోను, అదే 'మలైకళ్లన్' పేరుతో తీయగా ఎంజిఆర్‌కు జంటగానూ నటించారు. ఈ చిత్రాలేకాక ఆ తర్వాత ఎంజిఆర్‌తో నటించిన దాదాపు అన్ని చిత్రాలూ ఘన విజయం సాధించాయి. ఇలా ఇద్దరు అగ్ర హీరోల సరసన విభిన్న తరహా పాత్రలు ధరించి, రాణించిన భానుమతి తమిళ ప్రేక్షక హృదయాల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని పొందారు. చండీరాణి (1953)తో తెలుగులో దర్శకత్వం వహించిన తొలి మహిళగానే కాకుండా ఆ చిత్రాన్ని మూడు భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం) తీసి అటువంటి ఫీట్ చేసిన మొట్టమొదటి దర్శకురాలిగా ఆమె ఖ్యాతి సంపాదించారు. అలాగే ఒక నటీమణి ఐదు దశాబ్దాలకు పైగా చిత్రరంగంలో తన పలుకుబడిని కొనసా గించడమూ విశేషమే. ఇలా భానుమతి ప్రత్యేకతల గురించి ఎంతైనా చెప్ప వచ్చు. నటి, రచయిత్రి, దర్శకురాలు, గాయని, సంగీత దర్శకురాలు, నిర్మాత, స్టూడియో అధినేత, ఎడిటర్, చిత్రకారిణి, జ్యోతిష్కురాలు, సోషల్ వర్కర్ ఇలా వివిధ విభాగాలలో ఆమె చేసిన కృషిని మనం పరిశీలించవచ్చు. అయితే మనవాళ్లు ఇతర భాషల్లో సాధించిన ఘనత అనే కోణంలో ఓ విహంగ వీక్షణంగా చూస్తే, భానుమతి చేసిన కృషి అసాధారణమనే చెప్పాలి. నిజానికి భానుమతి కాలంలో ఇతర భాషా చిత్రాల్లో నటించి పేరు తెచ్చుకున్న వారిలో టంగుటూరి సూర్యకుమారి (హిందీలో వతన్, ఉడన్ ఖటోలా వంటి చిత్రాలు) కన్నాంబ, అంజలీదేవి వంటి వారున్నారు. కానీ ఆ నటీమణులకు భానుమతికి లభించినంత ఖ్యాతి, కీర్తి దక్కలేదు. (సావిత్రి ఆ తర్వాతే రంగప్రవేశం చేశారు). భానుమతి కన్నడ ప్రేక్షకులకు కూడా సుపరిచితులే. 'నలదమ యంతి' (1957) అనే చిత్రాన్ని తెలుగు, కన్నడ భాషల్లో నిర్మించగా ఆ చిత్రాల్లో ఆమె దమయంతిగా, కెంపరాజ్ నలుడుగా నటించారు. తెలుగులో ఆమె ధరించిన పాత్రల వైవిధ్యం గురించి, ఆమె నటనా ప్రతిభ గురించి ప్రత్యే కించి చెప్పనక్కరలేదు. ఏ భాషలో నటించినా పండితులు, పామరుల ప్రశంసలను ఒకేరీతిలో పొందగలిగారు. భానుమతి హిందీలో 'రాణి', షంషేర్, నిషాన్, మంగళ, చండీరాణి చిత్రాల్లో నటించారు. మంగళ, నిషాన్ చిత్రాలను జెమిని సంస్థ నిర్మించింది. ఈ చిత్రాలలో గీతాధర్, షంషాద్ బేగం భానుమతికి గాత్రదానం చేయడం విశేషం. మంగళ (1951) తెలుగు, హిందీ భాషల్లో తయారైంది. అందుకు భానుమతి అందుకున్న పారితోషికం లక్ష రూపాయలు. బాంబే టాకీస్ వారు బొంబాయిలో తీసిన 'షంషేర్' చిత్రంలో భానుమతి అశోక్‌కుమార్ సరసన నాయికగా నటించారు.

(మిగతా వచ్చేవారం)

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025


‘మిస్టర్ బచ్చన్’ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన భాగ్యశ్రీ బోర్సే మంచి గుర్తింపు దక్కించుకుంది. టాలీవుడ్‌లో మొదటి సినిమా ఫ్లాప్ అయినా అందంతో అందరి దృష్టిని ఆకర్షించింది. టాలీవుడ్‌కి మరో మంచి హీరోయిన్ దొరికింది అనిపించుకుంది. మిస్టర్ బచ్చన్ ఫలితంతో సంబంధం లేకుండా ఏకంగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండకు జోడీగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమాను చేసే అవకాశం దక్కించుకుంది. విజయ్ దేవరకొండ హీరోగా రూపొందుతున్న ‘కింగ్డమ్’ సినిమాతో భాగ్యశ్రీ బోర్సే మరోసారి తన అదృష్టం పరీక్షించుకునేందుకు రెడీ అవుతోంది. కింగ్డమ్ హిట్ అయితే భాగ్యశ్రీ టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. మహారాష్ట్రలో పుట్టిన భాగ్యశ్రీ బోర్సే చిన్న వయసులోనే ఫ్యామిలీతో కలిసి సౌత్ ఆఫ్రికా వెళ్లింది. నైజీరియాలోని లాగోస్‌లో భాగ్యశ్రీ చదువుకుంది. బిజినెస్ మేనేజ్మెంట్ చేయడం కోసం ఇండియాకు వచ్చిన భాగ్యశ్రీ బోర్సే మోడలింగ్‌పై ఆసక్తిని కనబర్చింది. పలు యాడ్‌లలో నటించిన భాగ్యశ్రీకి డైరీ మిల్క్ చాక్లెట్ యాడ్ మంచి గుర్తింపును తెచ్చి పెట్టింది. ఆ యాడ్‌తో వచ్చిన గుర్తింపుతో బాలీవుడ్ సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అక్కడ నుంచి టాలీవుడ్‌లో ఈ అమ్మడు అడుగు పెట్టింది. మొత్తానికి బిజినెస్ మేనేజ్మెంట్ చేసేందుకు సౌత్ ఆఫ్రికా నుంచి వచ్చిన భాగ్యశ్రీ బోర్సే మోడలింగ్‌పై ఆసక్తితో యాడ్స్‌లో నటించి, అటు నుంచి ఏకంగా సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. హరీష్ శంకర్ ఈమెను ఒక యాడ్‌లో చూసి రవితేజకు జోడీగా నటింపజేశాడని సమాచారం. రవితేజ సరసన నటించడంతో మంచి గుర్తింపు దక్కించుకున్నప్పటికీ, ఆ సినిమా సక్సెస్ కాకపోవడంతో ఎక్కువ ఆఫర్లు రాలేదు. అయితే విజయ్ దేవరకొండతో ఈమె కలిసి నటిస్తున్న కింగ్డమ్ పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయని ఇటీవల విడుదలైన టీజర్ చెప్పకనే చెబుతోంది. కింగ్డమ్ సినిమా కనుక సూపర్ హిట్ అయితే కచ్చితంగా టాలీవుడ్‌తో పాటు కోలీవుడ్, బాలీవుడ్‌లోనూ భాగ్యశ్రీ బోర్సే బిజీ హీరోయిన్‌గా మారే అవకాశాలు ఉన్నాయి. కింగ్డమ్ సినిమాను పాన్ ఇండియా రేంజ్‌లో భారీ ఎత్తున విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.  ఎంతో మంది హీరోయిన్స్ ఇండస్ట్రీలో చాలా కష్టపడి ఎంట్రీ ఇస్తారు. అంతకు ముందు అవకాశాల కోసం చాలా కష్టాలు పడుతారు. కానీ భాగ్యశ్రీ మాత్రం అనూహ్యంగా హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. బిజినెస్ మేనేజ్మెంట్ కోసం ఇండియాకు వచ్చిన భాగ్యశ్రీ మోడలింగ్‌పై ఆసక్తిని కనబర్చడం, ఆ తర్వాత సినిమాల్లో పిలిచి మరీ అవకాశాలు ఇవ్వడం అదృష్టం గా భావించవచ్చు.





టాలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్న తెలుగుమ్మాయిలలో వైష్ణవి చైతన్య ఒకరు. షార్ట్ ఫిల్మ్ ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ కథానాయికగా ఫస్ట్ మూవీతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఇప్పుడు వరుస చిత్రాలతో దూసుకుపోతుంది. ప్రస్తుతం వైష్ణవి చైతన్య ఇన్ స్టాలో షేర్ చేసిన ఫోటోస్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. బేబీ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది వైష్ణవి చైతన్య. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు పోషించిన ఈ ముద్దుగుమ్మ.. హీరోయిన్ గా తొలి సినిమాతోనే హిట్టు కొట్టింది. దీంతో ఇండస్ట్రీలో ఓ రేంజ్ క్రేజ్ వచ్చేసింది. బేబీ తర్వాత వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలో బిజీగా మారిపోయింది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ సరసన జాక్ మూవీలో నటిస్తుంది. ఇందులో వైష్ణవి లుక్ ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన కిస్ సాంగ్ వైరలవుతుంది. జాక్ మూవీలో వైష్ణవి డ్యూయల్ రోల్ చేయబోతున్నట్లు సమాచారం. రెండు క్యారెక్టర్స్ డిఫరెంట్ గా ఉండనున్నాయని టాక్. ఇక ఎప్పటిలాగే ఈ సినిమాలో తెలంగాణ యాసలో అదరగొట్టనున్నట్లు తెలుస్తోంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025





మార్చి 28న రాబిన్‌హుడ్ సినిమా వస్తుంది. మీరందరూ మనస్ఫూర్తిగా ఆదరించాలని కోరుకుంటున్నాను. మైత్రి మూవీ మేకర్స్ నా హోం బ్యానర్ లా అయింది. నవీన్ కి రవికి ధన్యవాదాలు. మా డైరెక్టర్ వెంకీ కుడుములకి థాంక్యూ. నేను అనుకోకుండా చేసిన సినిమా అనుకున్న దానికంటే చాలా అద్భుతంగా వచ్చింది. ఇది నితిన్ కి నాకు చాలా ఇంపార్టెంట్ మూవీ. అందరం కలిసి ప్రేమతో ఈ సినిమా చేసాం.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025





తన తొలి సినిమా 'సినిమా బండి' ప్రశంసలు అందుకున్న దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఇప్పుడు తన రెండవ చిత్రం 'పరదా'తో వస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ అనుపమ పరమేశ్వరన్, దర్శన రాజేంద్రన్, సంగీత వంటి అద్భుతమైన తారాగణం ఈ చిత్రంలో నటిస్తున్నారు. ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ తో పాపులరైన రాజ్, డికె ఈ చిత్రానికి మద్దతు ఇస్తున్నారు. శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఆనంద మీడియా బ్యా నర్‌పై ఈ సినిమాని నిర్మిస్తు న్నారు. ఇప్పటికే విడుదల ఫస్ట్ లుక్ పోస్టర్, కాన్సెప్ట్ వీడియో, సినిమా టీజర్ కు అద్భుత మైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ మా అందాల సిరి సాంగ్ ని రిలీజ్ చేసి మ్యూజిక్ ప్రమోషన్స్ కిక్ స్టార్ చేశారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com






హీరో రాంచరణ్ తేజ్ సతీమణి ఉపాసన నటీమణి జాన్వీకపూర్ కు స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. ఉపాసన, ఆమె అత్తగారు సురేఖ కొణిదెల జాయింట్ గా అత్తమ్మాస్ కిచెన్ పేరిట తెలుగు ఆహార ఉత్పత్తుల బిజినెస్ ప్రారంభించడం తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఆర్సీ16 మూవీ చేస్తున్నారు. ఇందులో బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ చిత్రం షూటింగ్ కోసం హైదరాబాద్ వచ్చిన జాన్వీకి అత్తమ్మాస్ కిచెన్ నుంచి ఓ కిట్ బాక్స్ అందింది. ఈ బాక్స్ ను ఉపాసన స్వయంగా అందించడం విశేషం. రామ్ చరణ్, జాన్వీ ఆర్డర్ బుక్ చేస్తే ఇవాళ డెలివరీ ఇచ్చినట్టు అత్తమ్మాస్ కిచెన్ ఇన్ స్టాగ్రామ్ ద్వారా వెల్లడించింది. ఇంతకీ ఆర్సీ 16 సెట్స్ పై ఏం వండబోతున్నారు?.. వేచి చూడండి! అంటూ ఆ పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది. ఇక పోతే ఆర్సీ 16 సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025




టాలీవుడ్ ముద్దుగుమ్మ, తెలుగు అమ్మాయి అంజలి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు మూవీతో ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ప్రస్తుతం వరస సినిమాలు, వెబ్ సిరీస్‌లతో ఫుల్ బిజీగా ఉన్న ఈ బ్యూటీ తాజాగా స్టైలిష్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. తన గ్లామర్‌తో మతిపోగొడుతుంది. బ్యూటీ అంజలి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఫొటో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదు. కానీ షాపింగ్ మాల్ సినిమాతో ఈ ముద్దుగుమ్మ తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తర్వాత జర్నీ సినిమాతో తెలుగు అభిమానులకు మరింత దగ్గరైంది ఈ చిన్నది. ఈ సినిమా తర్వాత అంజలికి తెలుగులో అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అచ్చం తెలుగు అమ్మాయిలా కనిపించి ప్రేక్షకుల మనసు దోచేసుకుంది.



అతిలోక సుందరీ శ్రీదేవీ కూతురు జాన్వీకపూర్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. అచ్చం తల్లిలా అందం, అభినయంతో అభిమానుల్ని సొంతం చేసుకుంది. దఢఖ్ మూవీతో ఈ భామ వెండితెర మీద ఎంట్రీ ఇచ్చింది. టాలీవుడ్ ఈ భామ.. దేవరలో జూనియర్ ఎన్టీఆర్ సరసన నటించి తనదైన స్టైల్ లో మార్కులు కొట్టేసింది. జాన్వీపాప.. ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో హాట్ హాట్ గా, ట్రెండీగా  అందాలను ఆరబోస్తు.. కుర్రాళ్లకు నిద్రలేకుండా చేస్తుంటుంది. రెడ్ కలర్ మోడ్రన్ డ్రస్‌లో జాన్వీలుక్ సూపర్బ్ అంటూ మిల...మిలా..మెరిసిపోతుందని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

**చియాన్ విక్రమ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్-ప్యాక్డ్ మూవీ వీర ధీర సూరన్. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పిక్చర్స్ రియా శిబు నిర్మించిన ఈ చిత్రం ఒక యాక్షన్ థ్రిల్లర్, ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస రెస్పాన్స్ వచ్చింది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్ ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది. మార్చి 27న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.**

హీరో విక్రమ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. మాస్ సినిమాలు చేస్తున్నాను కానీ రస్టిక్ గా ఉండే సినిమా చేసి చాలా రోజులైంది. ఫ్యాన్స్ కోసం మంచి రస్టిక్ యాక్షన్ ఉన్న ఒక సినిమా చేయాలని నేను డైరెక్టర్ అరుణ్ అనుకున్నాం. యాక్షన్ తో పాటు మంచి ఎమోషన్ ఉన్న సినిమా ఇది. ఇలాంటి సినిమాలు చేయడానికి మంచి పెర్ఫార్మర్స్ కావాలి. ఈ సినిమా కోసం మేము ఫస్ట్ అప్రోచ్ అయిన యాక్టర్ సూర్య గారు. ఆయన ఇందులో క్యారెక్టర్ చేయడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ క్యారెక్టర్ కి సూర్య గారు అయితేనే పర్ఫెక్ట్ . నేను ఎస్ జె సూర్య గారి సినిమాలకి బిగ్ ఫ్యాన్ ని. యాక్టర్ గా ఆయన చాలా అద్భుతమైన పాత్రలు చేస్తున్నారు. ఒక పాత్రతో మరో పాత్రకి చాలా వైరుధ్యం ఉంటుంది. యాక్టర్ గా ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమాలో సూర్య గారితో కలసి యాక్ట్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్ . తుషార గారు డిఫరెంట్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ఈ సినిమాలో ఆమె పెర్ఫార్మెన్స్ క్యారెక్టర్ మెమొరబుల్ గా ఉంటాయి. పృధ్వి గారికి ఈ సినిమా ఒక టర్నింగ్ పాయింట్ అవుతుంది. ప్రసాద్ గారు లక్కీ హ్యాండ్. ఆయన మా సినిమాని రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఇది డిఫరెంట్ మాస్ కమర్షియల్ ఎంటర్టైనర్ . డైరెక్టర్ అరుణ్ఈ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు. ఒక ఆడియన్స్ ఇలాంటి సినిమాని చూడడానికి ఇష్టపడతాను. జీవి ప్రకాష్ కుమార్ వండర్ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు . ప్రొడ్యూసర్స్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాని గ్రాండ్ గా నర్మించారు. తెలుగులో అన్ని రకాల సినిమాలు అద్భుతమైనటువంటి విజయాన్ని సాధిస్తున్నాయి. యాక్టర్స్ కి ఇది చాలా గొప్ప అవకాశం. అన్ని రకాల పాత్రలు చేసే ఛాన్స్ ఉంటుంది . తెలుగు ఆడియన్స్ చూపిస్తున్న ప్రేమ అద్భుతం. వారి ప్రేమకి నా కృతజ్ఞతలు. మార్చి 27న ఈ సినిమా వస్తోంది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా కచ్చితంగా మీరంతా ఎంజాయ్ చేస్తారని నమ్ముతున్నాను. ఈ సినిమా ఫస్ట్ షాట్ నుంచే కథ మొదలైపోతుంది. అందుచేత ఒక ఫైవ్ మినిట్స్ ముందే థియేటర్ లో వుండేలా చూసుకోవాలని ప్రేక్షకులుని కోరుతున్నాను'అన్నారు.

యాక్టర్ యస్ జె సూర్య మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. వీర ధీర శూర ప్రమోషన్ కోసం ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉంది. సినిమా ట్రైలర్ టీజర్ కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. మంచి కంటెంట్ ఎక్కడున్నా సరే తెలుగు ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తున్నారు. హాలీవుడ్ డైరెక్టర్ మార్టిన్ స్కోర్సెస్ అంటే డైరెక్టర్ అరుణ్ గారికి చాలా పిచ్చి. ఒకవేళ మార్టిన్ స్కోర్సెస్ రాజమండ్రిలో సినిమా చేస్తే ఎలా ఉంటుందో ఈ సినిమా అలా ఉంటుంది. రంగస్థలం లాంటి రా అండ్ రస్టిక్ సినిమా ఇది. ఇక్కడ స్పైడర్ సినిమా చేశాను. అలాగే చాలా సినిమాలు డబ్బింగ్ రూపంలో వచ్చాయి. అన్ని పాత్రలకి మంచి రెస్పాన్స్ వచ్చింది. నాని గారితో చేసిన సరిపోదా శనివారం సినిమాకి ఆడియన్స్ నుంచి చాలా అద్భుతమైనటువంటి స్పందన వచ్చింది. ఖుషి సినిమాతో డైరెక్టర్ గా ఎంత మంచి స్థాయి దొరికిందో యాక్టర్ గా సరిపోదా శనివారంతో అలాంటి ఆదరణ తెలుగులో లభించింది. వీరధీరలో నా క్యారెక్టర్ పెర్ఫార్మెన్స్ చాలా కొత్తగా ఉంటుంది. అరుణ్ చాలా టాలెంటెడ్ డైరెక్టర్. ఈ సినిమాలో 16 మినిట్స్ డ్యూరేషన్ గల ఒక సింగిల్ షాట్ ఉంది. ఆ షాట్ కోసం చాలా రిహార్సల్స్ చేశారు. ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా ఒక రాత్రంతా ఆ షాట్ తీస్తూనే ఉన్నాం. ఆ షాట్ గురించి చెప్తుంటే గూజ్ బంప్స్ వస్తున్నాయి. నిజంగా మీరు థియేటర్స్ లో చూడాల్సిందే. మీలానే నేను విక్రమ్ గారికి అభిమానిని. విక్రమ్ గారు లాంటి యాక్టర్ ఉండడం మన సౌత్ ఇండస్ట్రీకి గర్వకారణం. ప్రేక్షకులకి మంచి సినిమా ఇవ్వాలనే ప్రేమతో ఈ సినిమా చేశాం. కచ్చితంగా ఆడియన్స్ ఒక మంచి హిట్ ఇస్తారనే నమ్మకం ఉంది. తిరుపతి ప్రసాద్ గారు ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి ప్రేక్షకులు చాలా మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నాను'అన్నారు.

హీరోయిన్ తుషారావిజియన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా కోసం అందరం చాలా హార్డ్ వర్క్ చేసాము. కచ్చితంగా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుందని నమ్ముతున్నాను. లవ్ యు ఆల్. థాంక్యూ'అన్నారు

యాక్టర్ పృథ్వి మాట్లాడుతూ.. ప్రసాద్ గారి హ్యాండ్ గోల్డెన్ హ్యాండ్. ఈ సినిమాని ఆయన తెలుగులో రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. విక్రమ్ గారు డిక్షనరీ ఆఫ్ యాక్టింగ్. ఏ ఎమోషన్ అయినా అద్భుతంగా పండించగలరు. ఎస్ జె సూర్య గారు అద్భుతమైన పాత్రలతో జనాల్లోకి వెళ్లిపోయారు. ఇలాంటి అద్భుతమైనటువంటి నటుల మధ్య నటించే అవకాశం ఇచ్చినటువంటి డైరెక్టర్ అరుణ్ గారికి ఈ సినిమా నిర్మాతలకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. విక్రమ్ గారు ఎస్ జె సూర్య గారు లాంటి నటులతో నటించడం గొప్ప అదృష్టం. వారి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఈ సినిమాలో నటించిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమా పెద్ద విజయాన్ని సాధిస్తుంది'అన్నారు.

నిర్మాత ఎన్వి ప్రసాద్ మాట్లాడుతూ.. మహారాజా తర్వాత మేము తెలుగులో చేస్తున్న సినిమా ఇది. కచ్చితంగా ఇది సెన్సేషనల్ హిట్ అవుతుంది. ప్రేక్షకులు ఇప్పుడు ఏం కోరుకుంటున్నారో అన్ని ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉన్నాయి.




సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025



మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్‌లాల్, పృథ్వీరాజ్ సుకుమారన్ కాంబోలో తెరకెక్కిన భారీ చిత్రం 'L2E: ఎంపురాన్'. చిత్రాన్ని ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మురళీ గోపి కథను అందించారు. ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 27న మలయాళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ అవుతుంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది.



సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025

సమంత ఓవైపు మయోసైటిస్ కి చికిత్స పొందుతూనే, సిటాడెల్ సిరీస్ లో నటించిన సంగతి తెలిసిందే. సిటాడెల్- హనీ బన్నీలో క్లిష్టమైన స్టంట్స్ తో అదరగొట్టేసింది. అయితే ఈ శ్రమ వృధా పోలేదు. సామ్ నటన, యాక్షన్ సీన్స్ కి ప్రజల నుంచి అద్భుత స్పందన వచ్చింది. మాతృకలో ప్రియాంక చోప్రా నటన కంటే, భారతీయ వెర్షన్ రీమేక్ లో సమంత నటనకు ఎక్కువ గుర్తింపు దక్కింది. ఇప్పుడు సిటాడెల్: హనీ బన్నీలో తన నటనకు సమంత రూత్ ప్రభు ఉత్తమ నటిగా ఓటీటీ అవార్డును గెలుచుకుంది. రాజ్ డికె దర్శకత్వం వహించిన ఈ సిరీస్‌లో వరుణ్ ధావన్ కూడా ప్రధాన పాత్రలో నటించిన సంగతి తెలిసిందే. న్యూస్18 షోషా రీల్ అవార్డ్స్ 2025 ఉత్సవాల్లో పాల్గొన్న సమంత ఆనందానికి అవధుల్లేవ్. అవార్డ్ అందుకున్న సమంత కళ్లలో మెరుపులు కనిపించాయి. తన హార్డ్ వర్క్‌కి తగిన గుర్తింపు లభించిందనే ఆనందం తన కళ్లలో కనిపించింది. హీరామండి లో నటించిన మనీషా కొయిరాలా, సోనాక్షి సిన్హా, అదితీరావ్ కూడా ఉత్తమ నటి అవార్డ్ కోసం పోటీపడ్డారు. కానీ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డ్ సమంతను వరించింది. కిల్లర్ సూప్‌లో నటనకు గాను కొంకణా సేన్ శర్మ కూడా నామినేషన్లలో ఉన్నారు. ప్రైమ్ వీడియో సిరీస్ భారతీయ వెర్షన్ అయిన సిటాడెల్: హనీ బన్నీ సమంతను పవర్ ఫుల్ యాక్షన్ ప్యాక్డ్ పాత్రలో ఆవిష్కరించింది. వెబ్ సిరీస్ లో సామ్ ప్రమాదకరమైన, రహస్య మిషన్‌లో ఏజెంట్‌గా నటించింది. ఆమె భర్తగా వరుణ్ ధావన్ నటించాడు.  ఈ ఏడాదంతా సమంత బిజీగా ఉంది. ప్రస్తుతం నిర్మాతగా మా ఇంటి బంగారం చిత్రీకరణపైనా సామ్ దృష్టి సారించింది. రాజ్ డికే నిర్మిస్తున్న రక్త్ బ్రహ్మాండ్‌లోను కీలక పాత్రలో నటిస్తోంది. సినిమా, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ రెండింటిలోనూ షోషా రీల్ అవార్డ్సని అందిస్తున్న సంగతి తెలిసిందే.





సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025




డా. మంచు మోహన్ బాబు పుట్టిన రోజు (మార్చ్ 19) సందర్భంగా ‘కన్నప్ప’ నుంచి మహాదేవ శాస్త్రిని పరిచయం చేశారు. ఈ మేరకు మేకర్లు ఓ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. మహాదేవ శాస్త్రి పాత్ర కోసం మోహన్ బాబు ఎలా మేకోవర్ అయ్యారు? షూటింగ్ ఎలా జరిగింది? ఆ పాత్ర కోసం పడిన కష్టం ఏంటి? అని తెలియజేసేలా గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో సుద్దాల అశోక్ తేజ సాహిత్యం, శంకర్ మహదేవన్ గాత్రం, స్టీఫెన్ దేవస్సీ బాణీ అద్భుతంగా ఉంది. మహదేవ శాస్త్రి ఔనత్యాన్ని తెలియజేసేలా ఈ పాట ఉండబోతోందని అర్థం అవుతోంది. మోహన్ బాబు బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ ప్రస్తుతం అందరినీ ఆకట్టుకుంటోంది. విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రాబోతోన్న కన్నప్ప సినిమాను ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ చేయబోతున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్లు, పాటలకు మంచి స్పందన వచ్చింది. అలాగే అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్రలకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. ఇక అతి త్వరలోనే కన్నప్ప ట్రైలర్‌ను రిలీజ్ చేసి మరింతగా అంచనాలు పెంచేందుకు చిత్రయూనిట్ రెడీగా ఉంది.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 28 మార్చి 2025




బేబీ డమరి సమర్పణలో శ్రీ పద్మాయల ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న "ఎర్రచీర - ది బిగినింగ్" చిత్రం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో ప్రముఖ నటుడు రాజేంద్రప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని నటిస్తుండగా, దర్శకుడు సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ అంశాలతో కూడిన ఈ చిత్రం మొదట శివరాత్రి కానుకగా విడుదల కావాల్సి ఉంది. అయితే, సాంకేతిక కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ఇప్పుడు వేసవి సీజన్‌లో ఏప్రిల్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా నిర్మాతలలో ఒకరైన ఎన్ వివి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, "ఈ చిత్రంలో క్లైమాక్స్ ఎపిసోడ్, అనేకమంది అఘోరాలతో శివుడిని అత్యద్భుతంగా చూపిస్తూ షూట్ చేసిన సీక్వెన్స్ అద్భుతంగా వచ్చిందని, కుటుంబం అంతా పిల్లలతో సహా చూసి ఆనందించదగ్గ సినిమా అని అన్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www. suryaa.com














సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
ఐశ్వర్య మీనన్